క్లుప్తంగా

సింహ వాహనంపై వేణుగోపాలుడు



సింహ వాహనం పై ఊరేగుతున్న వేణుగోపాలుడు

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులో వెలసిన రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారు జామున సింహవాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

ఇంటర్మీడియెట్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

మర్రిపూడి: మండలంలోని రావిళ్లవారిపాలెం గ్రామంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో (2024–25 విద్యా సంవత్సరం) ఇంటర్ మొదటి సంవత్సరానికి బైపీసీ గ్రూపు ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ సీతాబాయ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ బైపీసీ గ్రూపులో చేరాలని ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 22 నుంచి 27 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను కేజీబీవీ పాఠశాలలో స్వీకరిస్తారన్నారు. వివరాలకు సెల్: 9398446939, 9985152910 నంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

బాలికా విద్యకు సహకరించాలి

పీసీపల్లి: బాలికా విద్యకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రిన్సిపాల్ బి. సుజాత తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ గ్రూప్‌లో బైపీసీ కూడా చేర్చుతామన్నారు. దరఖాస్తులు ఈ నెల 22 నుంచి 27 వరకు స్వీకరిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు 7702076045, 8886392717కు సంప్రదించాలని కోరారు.

సబ్సిడీ విత్తనాలు పంపిణీకి సిద్ధం



విజయ్ కుమార్

కొండపి (సింగరాయకొండ): సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కొండపి మండల వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 50 శాతం రాయితీతో పంపిణీ చేసేందుకు మొత్తం 64 క్వింటాళ్ల జనుములు, జీలుగు, పిల్లిపెసర విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీ చేస్తారన్నారు. విత్తనాలు అవసరమైన రైతులు మీ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి పేర్లు నమోదు చేసుకొని తగిన రుసుము చెల్లించి విత్తనాలు తీసుకోవచ్చని చెప్పారు. జనుము, జీలుగ విత్తనాలు కేజీ రూ.44 కు, పిల్లిపెసర విత్తనాలు రూ.67 కు ఇస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ఉపాధి కూలీలకు పనిముట్లు అందించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.జి మస్తాన్

కొండపి (సింగరాయకొండ): జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు టెంటు, బుట్ట, పలుగు, పార, మెడికల్ కిట్, మజ్జిగ అధికారులు అందజేయాలని వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.జి మస్తాన్ కోరారు. మంగళవారం ఆయన మూగచింతల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో హరిబాబు, అగ్గిరాజు, సునీత, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ.313



టంగుటూరులో వేలంలో పాల్గొన్న వ్యాపారులు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో మంగళవారం నిర్వహించిన వేలంలో అత్యధిక ధర కేజీ రూ.313 పలికింది. కారుమంచి క్లస్టర్ గ్రామాల రైతులు 524 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 484 కొనుగోలయ్యాయి. కనిష్ఠ ధర కేజీ రూ.205, సరాసరి ధర రూ.263.09 పలికింది. వేలంలో మొత్తం 37 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

గొడవలు సృష్టిస్తే చర్యలు



పొన్నలూరులో ప్రజలతో మాట్లాడుతున్న సీఐ పాండురంగారావు



హనుమంతునిపాడు: బైక్‌లను పరిశీలిస్తున్న పోలీసులు

పొన్నలూరు: గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కొండపి సీఐ పాండురంగారావు హెచ్చరించారు. పొన్నలూరులో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించి నివాస గృహాల్లో తనిఖీలు చేపట్టి అనుమానితులను ప్రశ్నించడంతో పాటు సరైన పత్రాలు లేని 16 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ పాండురంగారావు మాట్లాడుతూ జూన్ 4వ తేదీన ఎన్నికల లెక్కింపు ఉన్నందున గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి అల్లర్లు, గొడవలు సృష్టించవద్దన్నారు. గొడవలకు పాల్పడితే రౌడీషీట్‌లు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజేష్, కొండపి, మర్రిపూడి ఎస్సైలు శివబసవరాజు, కృష్ణబాజీరావు, పోలీసులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

హనుమంతునిపాడు: శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే లక్ష్యంగా ప్రకాశం ఎస్పీ గరడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు మండలాల్లో, గ్రామాల్లో పోలీసు స్టేషన్ పరిధి గ్రామాల్లో మండల కేంద్రంలో పోలీసు అధికారులు మంగళవారం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం, ముఖ్య గ్రామాల కూడలిలో, అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్లు, పలుషాపులు గడ్డి వాములు, ఇతర ప్రాంతాల్లో, ఆయుధాలు, అక్రమ మద్యం అనుమానిత గ్రామాల్లోను ఇళ్లలో సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి వాటిలో 29 వాహనాలు సీజ్ చేశారు. సీఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికల కౌంటింగ్ సమయంలో అలజడలు సృష్టించిన, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసే కార్యక్రమాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ వెంకటేశ్వరావు, హనుమంతునిపాడు ఎస్సై శివనాగరాజు, పీసీపల్లి ఎస్సై, రమేష్, కనిగిరి ఎస్సై త్యాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

వెలిగండ్ల: అసాంఘిక శక్తులను అణచివేసే దిశగా పోలీసు యంత్రాంగం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ కు శ్రీకారం చుట్టింది. మండలంలోని మరపగుంట్లలో పామూరు సీఎం రామానాయక్ ఆధ్వర్యంలో వెలిగండ్ల, పామూరు, సీఎస్ పురం ఎస్సైలు కలిసి మంగళవారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల ఫలితాలు ప్రక్రిక పూర్తయ్యే వరకు ప్రక్రియ జరుగుతుందని ఎస్సై ఎం. శివ తెలిపారు. పామూరు, సీఎస్‌పురం ఎస్సైలు ప్రేమ్ కుమార్, సైదుబాబు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

టంగుటూరు: శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్ నిర్వహించామని సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వెనుక వైపు ఉన్న పోతుల చెంచయ్య కాలనీలో సీఐ ఆధ్వర్యంలో టంగుటూరు, జరుగుమల్లి ఎస్సైలు పున్నారావు, వెంకటేశ్వరరావు, 25 మంది సిబ్బంది మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్లను తనిఖీ చేశారు. సరైన పత్రాల లేని 11 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100కు తెలియజేయాలని కోరారు.



మరపగుంట్లలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు



టంగుటూరులో స్వాధీనం చేసుకున్న వాహనాలతో సీఐ రంగనాథ్, ఎస్సైలు

సహజ ఎరువులతో నేలకు ఆరోగ్యం

గుడ్లూరు: రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి సహజ సిద్ధ ఎరువులను వాడటం వలన కాలుష్యం బారిన పడకుండా భూములు పరిరక్షించుకోవచ్చనని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ అన్నారు. మండలంలోని సాలిపేట, చేవూరు, రావూరు రైతు భరోసా కేంద్రాల్లో భూసార పరిరక్షణపై మంగళవారం అవగాహన సదస్సులు, ర్యాలీలు చేశారు. రవికుమార్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు నుంచి భూములను సంరక్షించుకోవడం ప్రతి రైతు బాధ్యతన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం, జీవ సంబంధిత ఎరువులు వాడటం వలన భూమిని కాపాడుకోవడంతో పాటు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. భూసార పరిరక్షణ కోసం రైతులకు పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందజేస్తామన్నారు. జీలుగలు 10 కిలోలు బ్యాగ్ రూ. 440, పిల్లి పెసర 8 కిలోల బ్యాగ్ రూ. 536 కు రైతు భరోసా కేంద్రాల్లో అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

లింగసముద్రం: రసాయన ఎరువులు వాడకం తగ్గించి వాటికి ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్ట ఎరువులు, ఆర్గానిక్ ఎరువులు ఉపయోగించాలని మండల వ్యవసాయాధికారి టి.అబ్రహంలింకన్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని ముత్యాలపాడు, పెదపవని–1 రైతుభరోసా కేంద్రాల్లో పీఎం ప్రణాం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు భూసార పరిరక్షణకై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు రసాయ ఎరువులు వాడకం తగ్గించి వాటికి ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్ట ఎరువులు, బయో ఎరువులు, ఆర్గానిక్ ఎరువులు ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.



చేవూరులో మాట్లాడుతున్న ఏఓ రవికుమార్

ఎరువుల అందజేత

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు మొక్కల ఎదుగుదలకు వినియోగించే ఎరువులను నూతనంగా రూపొందించారు. ఈసందర్భంగా మంగళవారం కోవిలంపాడులో సర్పంచ్ షేక్.ఖాదర్‌బీ, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జికి విద్యార్థులు తయారు చేసిన ఎరువులను అందజేశారు. వారు మాట్లాడుతూ పంటపొలాలను ఆశించే తెగుళ్లను, పండ్ల తోటలను ఆశించే తెగుళ్లను నివారించాలన్నారు., మొక్కల ఎదుగుదల కోసం తయారు చేసిన ట్రైకోడెర్మా హర్జియానమ్ జీవన ఎరువులను సర్పంచ్‌కు అందజేయడంతోపాలు, పలు ప్రాంతాల్లో రైతులకు, గృహాల్లో అందజేశారు. అదేవిధంగా వర్మి కంపోస్ట్ ఆవశ్యకతను వారు రైతులకు వివరించి వారు తయారు చేసిన వర్మీకంపోస్టును అందజేశారు.



సీఎస్‌పురం: ఎరువులను అందజేస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

భక్తి శ్రద్ధలతో నరసింహస్వామి జయంతి



ప్రత్యేక అలంకారంలో లక్ష్మీ నరసింహస్వామి



పూజల్లో పాల్గొన్న చైర్మన్ బాలమురళీకృష్ణ దంపతులు

మార్కాపురం రూరల్: మార్కాపురం పట్టణ శివార్లలోని కపిలగిరిపై ఉన్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామివారి జయంతిని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి సహస్ర నామార్చన, పంచామృతాభిషేకం, చందనోత్సవం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు కల్యాణోత్సవం జరిగింది. ఆలయ అర్చకులు శ్రీరంగం రామానుజాచార్యుల దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ దంపతులు, కమిటీ ప్రతినిధి బొగ్గరపు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

వాగుమడుగులో పోలీసుల కార్డన్ సెర్చ్



బేస్తవారిపేటలో సీజ్ చేసిన మోటార్ సైకిళ్లు

- ధ్రువీకరణ పత్రాలు లేని 10 వాహనాలు సీజ్



వాగుమడుగులో మాట్లాడుతున్న ఎస్‌ఐ

కొనకనమిట్ల: మండలంలోని వాగుమడుగు గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పొదిలి సీఐ మల్లికార్జునరావు పర్యవేక్షణలో ఎస్‌ఐ మాధవరావు, తన సిబ్బందితో వాగుమడుగులోని పలు నివాస గృహాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందుగా పోలీసు బలగాలతో గ్రామంలో కవాతు నిర్వహించి, శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు.

బేస్తవారిపేట: స్థానిక బీసీ కాలనీలో కంభం సీఐ రామకోటయ్య, బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం కార్డన్ సెర్చ్ చేశారు. 25 మోటార్ సైకిళ్లకు ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. కంభం, అర్ధవీడు ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

నల్లబండ బజారులో కార్డన్ సెర్చ్

గిద్దలూరు రూరల్: పట్టణ శివారు నల్లబండ బజారులోని జంగాల కాలనీలో స్థానిక సీఐ వైవీ సోమయ్య ఆధ్వర్యంలో మంగళవారం కార్డన్ సెర్చ్ చేశారు. కాలనీలోని గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ తన సిబ్బందితో సహా కలిసి కాలనీలోని ప్రతి గృహాన్ని తనిఖీ చేశారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ చట్టాన్ని గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా తనిఖీల్లో ఎటువంటి పత్రాలు లేని 10 బైక్‌లను గుర్తించి వాటిని పోలీసుస్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎస్సై తోట వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి

కనిగిరి రూరల్: ఇటీవల నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెలిగండ్ల మండలానికి చెందిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ డీఎంకు వినతి పత్రం అందచేశారు. నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వల్లే ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదం సమయంలో బస్సు నడుపుతున్న డ్రైవర్‌కు ఓవర్ డ్యూటీ వేశారని, ముందు రోజు మధ్యాహ్నం చెన్నై డ్యూటీ నుంచి కనిగిరికి దిగిన డ్రైవర్‌కు మళ్లీ రాత్రికి చెన్నై డ్యూటీకి పంపించారని తెలిపారు. దీనివల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే రెండు ప్రాణాలు పోయాయని, మరి కొందరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అనాథలైన మృతుల కుటుంబాల పిల్లలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామినూతల కోటయ్య, జేపీ రాజు, డానియేల్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి విద్యా దీవెన, వసతి దీవెన



మాట్లాడుతున్న లక్ష్మా నాయక్



పాల్గొన్న రెవెన్యూ డివిజన్ పరిధిలోని వెల్ఫేర్ అధికారులు

కనిగిరి రూరల్: డిగ్రీ ఆపై ఉన్నత చదువులు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇబీసీ, మైనార్టీ విద్యార్థులకు 2023–24 విద్యాసంవత్సరంకు అర్హత కల్గిన వారందరికి విద్యాదీవెన, వసతి దీవెన లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని కనిగిరి సాంఘిక సంక్షేమ అధికారి పి. శివనాయక్ అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, వార్డ్ ఎడ్యుకేషనల్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు, కళాశాల కోర్డినేటర్లకు అవగాహన, సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్ మాట్లాడుతూ అర్హత కల్గిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీలకు విద్యా దీవెన, వసతి దీవెన లబ్ధి చేకూరే విధంగా దిశ నిర్దేశం చేశారు. జాయింట్ ఖాతాలను అప్డేట్ చేయాలని ఆదేశించారు. 2019–20 విద్యా సంవత్సరానికి సంబంధించి విడుదలైన విద్యా దీవెన నగదును సంబంధిత కళాశాలలకు జమచేయని, తల్లుల ఖాతాలను గుర్తించి, నవశకం లాగిన్ నుంచి డౌన్లోడ్ చేసి నోటీసులను అందించాలన్నారు. లాగిన్‌లో అప్డేట్ చేయాలన్నారు. గడిచిన త్రైమాసికంలోని నిధులను కళాశాలలకు ఫీజులు చెల్లించని తల్లులకు కౌన్సెలింగ్ చేసి, చెల్లించే విధంగా చేయాలని, వాటిని కూడా నవశకం లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి 5 స్టెప్స్ వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, కారణాలను నవశకం లాగిన్‌లో అప్డేట్ చేయాలన్నారు. ఎస్‌పీసీఐ పెండింగ్ ఉన్న ఎస్సీ విద్యార్థుల ఆధార్ నంబర్‌ను బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయించాలన్నారు. స్పందించని అధికారులపై శాఖపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. దర్శి సహాయ సాంఘిక సంక్షేమాధికారి షేక్ రబియా బేగం, వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



ఉలవపాడులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



గుడ్లూరులో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

గుడ్లూరు: విద్యార్థులు ప్రతి రోజూ పుస్తక పఠనం చేయడం వలన విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని గ్రంథపాలకుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎర్రా ప్రగడ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చదివించడంతో పాటు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గెలుపొందిన విద్యార్థులకు శిక్షణ ముగింపు రోజు బహుమతులు అందిస్తామన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఉలవపాడు: స్థానిక గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ఈ పోటీలు నిర్వహించారు. నచ్చిన జాతీయనాయకుడు అనే అంశంపై పోటీలు జరిగాయి. జాతీయ నాయకుల జీవిత చరిత్రలు చదివించారు. మొత్తం 42 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గత వారం నుంచి జరిగిన పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. స్థానిక గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

కౌంటింగ్‌పై ఏజెంట్లకు అవగాహన

కొండపి(సింగరాయకొండ): జూన్ 4వ తేదీ నిర్వహించనున్న కౌంటింగ్‌లో ఏజెంట్ల విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లతో రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ.. కొండపి నియోజకవర్గ ఈవీఎంలు ఉంచిన రైజ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్స్ వద్ద సాయుధ బలగాలతో మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజూ డబుల్ లాక్ సిస్టమ్ సర్టిఫై చేస్తున్నామని, కలెక్టర్ నుంచి అనుమతి తీసుకుని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వివరాలు సరిచూసుకోవచ్చన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు మే 24న సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 4వ తేదీన రైజ్ కళాశాలలో కౌంటింగ్‌కు హాజరయ్యే ఏజెంట్లు ఆర్‌ఓ జారీ చేసిన గుర్తింపు కార్డు, ఫారం18 డూప్లికేట్‌తో రావాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఏజెంట్లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ ఏ.మల్లికార్జునరావు మంగళవారం తెలిపారు. మండలంలోని వీఆర్ కోట గ్రామ శివావారులో ఉన్న మన్నేరు నుంచి మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందింది. సిబ్బందితో వెళ్లి ఇసుక లోడుతో వెళుతున్న ఇసుక ట్రాక్టర్‌ను వీఆర్ కోట రైస్ మిల్లు వద్ద పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ చెప్పారు.

ట్రావెల్ బస్సు ఢీ కొని గేదె, దూడ మృతి

కనిగిరి రూరల్: ట్రావెల్ బస్సు ఢీ కొని గేదె, దూడ మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి జరిగింది. పామూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ట్రావెల్ బస్సు కనిగిరి మండలం మాచవరం సమీపంలో గేదెను, దూడను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. బాధితుడు హజరతయ్య ఫిర్యాదు చేశబూరు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.